ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.10.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పలు పార్లమెంటరీ కమిటీలను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పునర్వ్యవస్థీకరించారు.

2. పాకిస్తాన్ నుండి చొరబాట్లను నిరంతరం ప్రోత్సహించడంపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

3. కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లోని కొన్నిచోట్ల ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

4. జపాన్‌లోని ఐచి-నాగోయా వేదికగా గత రెండు వారాలకు పైగా సాగిన ఆసియా క్రీడలు ఈరోజు ముగియనున్నాయి.

**PARLIAMENT COMMITTEES**

వివిధ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన పలు పార్లమెంటరీ కమిటీలను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పునర్వ్యవస్థీకరించారు. బీజేపీ ఎంపీ భర్తృహరి మహతాబ్ ఆర్థిక శాఖ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. ఈ కమిటీలో లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది సభ్యులు ఉంటారు. విదేశీ వ్యవహారాల కమిటీ చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌ను స్పీకర్ నియమించారు. రైల్వే కమిటీకి బీజేపీ ఎంపీ సుధీర్ గుప్తా నాయకత్వం వహిస్తారు. రసాయనాలు, ఎరువుల కమిటీ చైర్‌పర్సన్‌గా లోక్‌సభ ఎంపీ డాక్టర్ కాకోలి ఘోష్ దస్తిదార్ నియమితులయ్యారు. వ్యవసాయం, పశుసంవర్ధకం, ఫుడ్ ప్రాసెసింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా

కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జీత్ సింగ్ చన్నీ, రక్షణ శాఖ కమిటీ చైర్‌పర్సన్‌గా బీజేపీ ఎంపీ రాధా మోహన్ సింగ్ వ్యవహరిస్తారు. జలవనరుల కమిటీ చైర్‌పర్సన్‌గా బీజేపీ ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూడీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ కమిటీ చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి ఉలక నియమితులయ్యారు. సమాచార, సాంకేతిక కమిటీ చైర్‌పర్సన్‌గా బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే నియమితులయ్యారు. ఈ కమిటీల పదవీ కాలం గత నెల సెప్టంబర్ 26వ తేదీ నుండి అమల్లోకి వస్తుంది.

NSD

**MEA - PAKISTAN**

పాకిస్తాన్ నుండి చొరబాట్లను నిరంతరం ప్రోత్సహించడంపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్ ఛార్జ్ డి ఎఫైర్స్‌ను పిలిపించి తన నిరసనను తెలియజేసింది. గత శుక్రవారం పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్ వద్ద అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో జరిగిన ఘటనపై పాకిస్తాన్ చేసిన ఆరోపణలను భారత్ ఖండించింది. ముగ్గురు వ్యక్తులు భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించారని, తిరిగి వెళ్లాలని సరిహద్దు భద్రతా దళం పలుమార్లు హెచ్చరించినప్పటికీ వారు వినకుండా సరిహద్దు కంచె వైపు దూసుకొచ్చారని విదేశాంగ శాఖ తెలిపింది. భద్రతా ముప్పు ఏర్పడటంతో బీఎస్ఎఫ్ బలగాలు చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని వివరించింది. అంతర్జాతీయ సరిహద్దు పవిత్రతను కాపాడాలని, ద్వైపాక్షిక ఒప్పందాలను కచ్చితంగా అమలు చేయాలని నిరసన పత్రంలో సూచించింది. తమ వైపు నుండి అక్రమ చొరబాట్లు జరగకుండా సరిహద్దు బలగాలను నియంత్రించాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఇస్లామాబాద్‌ను భారత్ డిమాండ్ చేసింది.

NSD

**JAISHANKAR - MEETING**

భారత్ - రష్యా సంబంధాలపై ఏర్పాటైన సలహా సంఘం సమావేశానికి విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అధ్యక్షత వహించారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, కనెక్టివిటీ, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలు తదితర అంశాల్లో ఇరు

దేశాల మధ్య ఉన్న బహుముఖ భాగస్వామ్య విశేషాలను విదేశాంగ మంత్రి ప్రస్తావించారు. ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలికేందుకు శాంతి చర్చలు, దౌత్య మార్గాలకు భారత్ అందిస్తున్న క్రియాశీలక మద్దతును కూడా సమావేశంలో విదేశాంగ మంత్రి పునరుద్ఘాటించారు.

NSD

**CENTRE - CLASSICAL LANGUAGES**

శాస్త్రీయ భాషల్లో పరిశోధనలకు సంబంధించి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఐదు విశిష్ట సేవా కేంద్రాలను మంజూరు చేసింది. ఉన్నత విద్యా శాఖ అస్సామీ, బెంగాలీ, మరాఠీ, పాలి, ప్రాకృత శాస్త్రీయ భాషలకు సంబంధించి ఈ ఐదు విశిష్ట అధ్యయన కేంద్రాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. భాషా, సాహిత్య రక్షణ, డిజిటలైజేషన్, ఉన్నత పరిశోధనలు, జ్ఞాన వ్యాప్తికి ఈ కేంద్రాలు ప్రత్యేక ప్రాతిపదికన తోడ్పడతాయి. అస్సాంలోని తేజ్‌పూర్ విశ్వవిద్యాలయం, పశ్చిమ బెంగాల్‌లోని విశ్వభారతి విశ్వవిద్యాలయం, పుణేలోని డెక్కన్ కాలేజ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఒడిశా కేంద్రీయ విశ్వవిద్యాలయం, గుజరాత్ కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఈ కేంద్రాలను నెలకొల్పనున్నారు. భారతీయ శాస్త్రీయ భాషల అధ్యయనం, పరిశోధన, పరిరక్షణ దిశగా ఈ కేంద్రాల ఏర్పాటు ఒక కీలక అడుగుగా నిలవనుంది.

NSD

**REV MP-AMIT SHAH**

భోపాల్‌లో నిన్న జరిగిన పశుపోషకుల సదస్సులో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొని పలు కీలక ప్రకటనలు చేశారు. 11 జిల్లాల నుండి దాదాపు 35 వేల మంది గోపాలకులు హాజరైన ఈ సదస్సులో, ఆవుల సంరక్షణ కేంద్రాల కోసం 101 కోట్ల రూపాయల నిధులను ప్రకటించారు. అలాగే ఉజ్జయినిలో 255 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే డెయిరీ ప్లాంట్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. భోపాల్‌లో 12 కోట్ల రూపాయలతో సెంట్రల్ ల్యాబొరేటరీని ఏర్పాటు చేశామని, శివపురిలో ఒక మినీ డెయిరీ ప్లాంట్‌ను నిర్మించనున్నామని అమిత్ షా తెలిపారు. ఈ కేంద్రాలు ఆవులు, గేదెల జాతులభివృద్ధికి కృషి చేస్తాయని వెల్లడించారు. అంతకుముందు, నూతన నేర చట్టాలపై మధ్యప్రదేశ్ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బ్రిటిష్ కాలం నాటి చట్టాలు వారి

ప్రభుత్వం, పరిపాలన రక్షణ కోసం రూపొందించబడ్డాయని, అయితే నూతన చట్టాలు పౌరుల ఆత్మగౌరవాన్ని, ఆస్తులను, ప్రాణాలను రక్షించడమే లక్ష్యంగా తెచ్చినవని స్పష్టం చేశారు.

బైట్ ... అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

NSD

**ISRAELI PRIME MINISTER**

రాబోయే ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అధికారిక జ్యోతిని వెలిగించేందుకు భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్ , ప్రధానమంత్రి నరేంద్ర మోదీలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఆహ్వానించారు. కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో టెలిఫోన్‌లో మాట్లాడిన నెతన్యాహు, విమానంలో జరిగిన దాడిని తన సాహసంతో తిప్పికొట్టినందుకు ఆయనను భారత్, ఇజ్రాయెల్ తో సహా ప్రపంచానికే వీరుడిగా అభివర్ణించారు. అలాగే కెప్టెన్ మచ్చర్ త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ , ఆయన కుటుంబ సభ్యులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

NSD

**EVE IMD WEATHER**

కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లోని కొన్నిచోట్ల ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా, ఈరోజు మరాఠ్వాడా, విదర్భ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఉత్తర కర్ణాటక ప్రాంతాల నుండి నైరుతి రుతుపవనాలు పూర్తిగా నిష్క్రమించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, కేరళ, కారైకాల్‌లతో పాటు అస్సాం, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో ఈరోజు వరకు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాగా, కొంకణ్, గోవా ప్రాంతాల్లో రాగల రెండు రోజుల పాటు వేడిగా, తేమతో కూడిన ప్రతికూల వాతావరణం నెలకొనే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది.

NSD

**ASIAN GAMES - CLOSING**

జపాన్‌లోని ఐచి-నాగోయా వేదికగా గత రెండు వారాలకు పైగా సాగిన ఆసియా క్రీడలు ఈరోజు ముగియనున్నాయి. ప్రారంభోత్సవం జరిగిన నాగోయా సిటీ మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలోనే భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు ముగింపు వేడుకలు ప్రారంభమవుతాయి. ఈ ఏడాది ఆసియా క్రీడల్లో భారత్ 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో కలిపి మొత్తం 85 పతకాలతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. నాగోయాలో జరగనున్న ముగింపు వేడుకల్లో భారత త్రివర్ణ పతాకధారిగా ప్రసిద్ధ షూటింగ్ క్రీడాకారిణి నీరు ధండా వ్యవహరిస్తారు. అథ్లెట్ల పరేడ్, క్రీడల అధికారిక ముగింపు ప్రకటనలతో ఈ వేడుకలు ముగుస్తాయి.

NSD

**CRICKET - IND vs WI FINAL**

వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. మొదటి రెండు మ్యాచ్‌లలో విజయం సాధించిన భారత్, నిన్న రాత్రి ముల్లన్‌పూర్ ( న్యూ ఛండీగఢ్) వేదికగా జరిగిన ఆఖరి వన్డేలో ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయింది.

NSD

**SHUKLA MP-II 04.10.2026**

**CRICKET - IND vs WI FINAL**

In Men's Cricket, India secured the three-match ODI series against the West Indies 2-1, winning the first two matches before suffering a five-wicket defeat in the final game in Mullanpur, New Chandigarh last night. Opted to bat first, India posted 351 for 7 in their allotted 50 overs, with Rohit Sharma hitting 92 and KL Rahul unbeaten 129 runs, setting the West Indies a target of 352. In reply, the visitors chased down the target, scoring 352 for 5 in 48.2 overs. West Indies captain Shai Hope, who scored 162, was named Player of the Match.

**VIKAS/NET/0600**

**SHUKLA MP-I 04.10.2026**

**CENTRE - CLASSICAL LANGUAGES**

Union Education Ministry has approved five Centres of Excellence for studies in classical languages. Department of Higher Education has

approved the establishment of the five Centres of Excellence for studies in Classical Assamese, Classical Bengali, Classical Marathi, Classical Pali and Classical Prakrit. The initiative will provide dedicated institutional support for advanced academic research, preservation and digitisation of linguistic and literary heritage, and wider dissemination of knowledge relating to these Classical Languages. The Centres of Excellence will be established at Tezpur University in Assam, Visva-Bharati University in West Bengal, Deccan College Post-Graduate and Research Institute in Pune, Central University of Odisha, and Central University of Gujarat. The initiative will provide dedicated institutional support for advanced academic research, preservation and digitisation of linguistic and literary heritage, and wider dissemination of knowledge relating to these Classical Languages. The establishment of these five Centres marks a significant step towards strengthening the institutional ecosystem for the study, research and preservation of India's Classical Languages.

**CB/Suparna/0450**

**SHUKLA MP-I 04.10.2026**

**MEA - PAKISTAN**

Ministry of External Affairs has summoned the Chargé d'Affaires of Pakistan High Commission to lodge India's strong protest over the continued facilitation of illegal cross-border infiltration from Pakistan. India also categorically rejected the baseless and motivated allegations regarding an incident in the Ferozepur sector, Punjab, along the International Border on Friday. External Affairs Ministry said that the Pakistani side was informed that three individuals infiltrated into Indian territory and despite multiple warnings by BSF to return to Pakistan, continued to move towards the border fence. The BSF was compelled to engage them for posing an imminent security threat. India said this incident highlights a clear pattern of repeated cross-border movement by armed narcotics syndicates operating from Pakistan. Pakistan was urged to investigate these cross-border infiltration, drug smuggling activities and the complicity of Pakistan Border Guarding forces, and to take appropriate remedial measures. Islamabad was further urged to ensure respect for the sanctity of the International Border, strictly observe relevant bilateral arrangements, mandate its forces to exercise effective control to prevent unauthorized movement from its side, and take definitive measures to prevent the recurrence of such incidents.

**CB/Suparna/0411**

**SHUKLA MP-I 04.10.2026**

**PARLIAMENT COMMITTEES**

Lok Sabha Speaker Om Birla has reconstituted several Parliamentary Committees related to different Ministries. BJP MP Bhartruhari Mahtab has been appointed as a chairperson of the Committee on Finance comprising 21 members from Lok Sabha and 10 members of Rajya Sabha. Mr Birla has appointed Congress MP Shashi Tharoor as chairperson of the Committee on External Affairs. It includes 21 members from lower house and 10 from upper house. While the committee on Railways will be headed by BJP MP Sudhir Gupta. Mr Birla has appointed Lok Sabha MP Dr. Kakoli Ghosh Dastidar as chairperson of Committee on Chemicals and Fertilizers. Congress MP Charanjit Singh Channi will be the chairperson of Committee on Agriculture, Animal Husbandry and Food Processing, BJP MP Radha Mohan Singh will be the chairperson of the Committee on Defence, BJP MP Rajiv Pratap Rudy has been appointed as a chairperson of the Committee on Water Resources, while the Committee on Rural Development and Panchayati Raj will be headed by the Congress MP Saptagiri Ulaka. BJP MP Nishikant Dubey has been appointed as a chairperson of Committee on Communications and Information Technology. The term of these Committees will be effective from 26th of last month.

**CB/AKSHIT/ANAND/0414**

**PARAS EP I 3.10.26**

**JAISHANKAR - MEETING**

External Affairs Minister Dr S Jaishankar today chaired a consultative committee meeting on India - Russia relations in New Delhi. During the meeting, Dr Jaishankar highlighted various aspects of India's multifaceted engagement including in trade, investments, energy, connectivity, culture and P2P domains. In a social media post, the External Affairs Minister said, he also highlighted India's active support to dialogue and diplomacy to end the Ukraine conflict.

<><>Suparna/2042 hrs

**PARAS EP-I 03-10-2026**

**EVE IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall at isolated places over Kerala, Mahe, Tamilnadu, Puducherry and Karaikal for tomorrow. IMD said that conditions are likely to become favourable for

further withdrawal of southwest monsoon from remaining parts of Marathwada and Vidarbha, some more parts of Maharashtra Chhattisgarh, Telangana and North interior Karnataka during next two days. The weather agency said that thunderstorms accompanied with lightning and gusty winds may prevail over Tamilnadu, Puducherry, Andhra Pradesh, Kerala, Karaikal, Assam, Nagaland, Manipur, Mizoram and Tripura till tomorrow. Meanwhile, Konkan and Goa may experience hot and humid weather for the next two days.

**<><><>AKSHIT/2030**

**SHUKLA MP-II 04.10.2026**

**ASIAN GAMES - CLOSING**

The Aichi-Nagoya Asian Games 2026 are set to conclude today, bringing more than two weeks of exciting sporting action to an end. The closing ceremony will be held at the Nagoya City Mizuho Park Athletic Stadium in Japan, the same venue that hosted the opening ceremony, and is scheduled to begin at 6 PM IST. India has put up an impressive performance at this year's Games, securing fourth place in the overall medal standings with a tally of 85 medals, including 21 gold, 27 silver and 37 bronze. India's women's flag-bearer for the closing ceremony has been confirmed as shooting star Neeru Dhanda, who will proudly carry the Tricolour in Nagoya. The ceremony will feature traditional closing proceedings, including the parade of athletes and the formal conclusion of the Games.

**VIKAS/NET/0427**

Israeli Prime Minister Benjamin Netanyahu has invited Indian pilot Captain Smit Machchhar and Prime Minister Narendra Modi to light the ceremonial flame at Israel's upcoming Independence Day celebrations. During a telephone conversation with Captain Machchhar, Mr Netanyahu praised the Indian pilot as a hero of India, Israel and the world for his bravery in foiling a mid-air attack. He also wished Captain Machchhar a speedy and complete recovery and conveyed his best wishes to the pilot's family.

**<><><>**

**BISHAL::CR DP-I 03.10.2026**

**REV MP-AMIT SHAH**

In Bhopal, Union Home Minister Amit Shah made several important

announcements today related to Gau Palaks and the new criminal laws.
**(V/C-ABHINAV GOEL)**

***Union Home and Cooperation Minister Amit Shah today addressed a state-level Gau Palak Sammelan at BHEL Dussehra Maidan in Bhopal. He announced 101 crore rupees for cow shelters at the Sammelan, attended by around 35 thousand Gau Palaks from 11 districts.***

***Amit Shah also virtually performed the foundation stone ceremony for a dairy plant to be built in Ujjain at a cost of 255 crore rupees. He said that a central laboratory has been set up in Bhopal at a cost of 12 crore rupees, and a mini dairy plant will be built in Shivpuri. He said the plant will work on improving the breeds of cows and buffaloes.***

***Before theGau Palak Sammelan, the Union Minister also inaugurated an exhibition by the Madhya Pradesh Police on the new criminal laws at BHEL Dussehra Maidan. Speaking at the programme, Mr. Shah said that the laws made by the British were meant to protect their government and administration. He said the new laws are aimed at protecting the dignity, property and lives of citizens. Abhinav Goel, Akashvani News, Bhopal.***

**ABHINAV GOEL/ BHOPAL/ MAIL/ 1356**